ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16.06.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గోవుల కొనుగోలు తరలింపుపై మెదక్ లో ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు, పలువురు బీజేపీ నాయకులను అరెస్ట్ చేశారు.
2. రాష్ట్రంలో మహిళ శక్తి పథకం కింద రానున్న ఐదు సంవత్సరాల్లో వివిధ పథకాల కింద మహిళ సంఘాలకు, ఒక లక్ష కోట్ల రూపాయలను రుణాలుగా అందిస్తారు.
3. జంటనగరాల్లో రానున్న బోనాల పండగ కోసం విస్తృత ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించారు.
4. ఆకాశవాణిలో ప్రసారమయ్యే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ప్రసంగాలు ఈ నెల చివరి ఆదివారం నుంచి పున:ప్రారంభవుతాయి.

**MEDAK:** మెదక్ పట్టణంలో చోటు చేసుకున్న హింసకాండకు సంబంధించి తెలంగాణ పోలీసులు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బీజేపీ మెదక్ పట్టణ అధ్యక్షుడు ఎం నయం ప్రసాద్, భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడితో పాటు మరో ఏడుగురిని అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు చెప్పారు. బక్రీద్ రోజు బలి ఇచ్చేందుకు మెదక్ లోని మిన్హాజ్ ఉల్ ఉలూమ్ మదర్-సా పశువులను కొనుగోలు చేసి, పశువులను మదర్-సా వద్దకు తీసుకురావడంతో స్థానిక హిందుత్వ సంస్థలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. అనంతరం పలువురు హిందుత్వ వాదులు, మదర్-సాకు చేరుకుని దాడి చేయడంతో అక్కడ ఉన్న అనేకమంది గాయపడ్డారని, వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారని తెలుస్తోంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అక్కడ అల్లరి మూకలను చెదరగొట్టారు. అనంతరం ప్రదర్శనకారులు ఆసుపత్రిపై కూడా దాడి చేసి రాళ్లు రువ్వడంతో పోలీసులు జోక్యం చేసుకుని లాఠీ ఛార్జ్ జరపవలసి వచ్చింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో

ఉందని, శాంతియుతంగా ఉందని మెదక్ పోలీసులు తెలియచేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. **(PTC)**

**RAJASINGH:** ఇదిలా ఉండగా గోషామ హాల్ భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు టి రాజా సింగ్ ను, శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ముందు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదయం ముంబై నుంచి హైదరాబాద్ వచ్చిన రాజాసింగ్.. విమానాశ్రయం నుంచి నేరుగా అల్లర్లు జరిగిన మెదక్ కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న దృష్ట్యా ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.**(DESK)**

**BANDI SANJAY :** మెదక్ లో గోరక్షక దళాలపై దాడి ఘటనపై కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆరా తీశారు. బాధ్యలపై చర్యలు తీసుకోవాలని , బాధితులపై అక్రమ కేసులు పెట్టొద్దని అధికారులను ఆదేశించారు.**(DESK)**

**KTR :** మెదక్ మత ఘర్షణలకు సంబంధించి కాం గ్రెస్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వాన్ని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తీవ్రంగా విమర్శించారు. గత తొమ్మిదిన్నర ఏళ్లుగా కేసీఆర్ పాలనలో తెలంగాణలో ఎటువంటి మత ఘర్షణలు, హింసకాండా లేకుండా శాంతియుతంగా ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో చట్టం,న్యాయం,శాంతి అనేవి లేవ ని, గతంలో ఏనాడూ మత విభేదాలు లేని మెదక్ వంటి పట్టణంలో కూడా ఇప్పుడు పరిస్థితి దారుణంగా మారింద ని ఆయన విమర్శించారు. **(X)**

**LOANS:** రాష్ట్రంలో మహిళ శక్తి పథకం కింద రానున్న ఐదు సంవత్సరాల్లో వివిధ పథకాల కింద మహిళ స్వయం సహాయక బృందాలకు రుణాల రూపంలో, లక్ష కోట్లను అందించాలని బ్యాంకులకు నిర్దేశించినట్లు రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. 2024 సంవ్సతరానికి మహిళ స్వయం సహాయక బృందాలకు, బ్యాంక్ లింకేజీ కూడా ఉన్న ప్రణాళికను హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రలో మంత్రి విడుదల చేశారు. బ్యాంక్ లింకేజీ ద్వారా మహిళ స్వయం సహాయక బృందాలకు

20 వేల కోట్ల రూపాయల వడ్డీ రహిత రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు 10 వేల నుంచి లక్షల రుపాయల వరకు రుణాలు తీసుకుసే స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు సీతక్క తెలిపారు. **(DESK)**

**REGISTRATION:** తెలంగాణలో పెంచిన వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఆగస్ట్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. ఆదాయ వనరులు పెంచుకోవడం కోసం తెలంగాణ ప్రభుత్వం భూముల ధరలను పెంచిన తర్వాత రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా పెంచింది. 2023 డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా భూముల విలువ, రిజిస్ట్రేషన్ ఛార్జీల విలువను పెంచింది. కాగా పెరిగిన భూముల విలువకు అనుగుణంగా ఎంతమేర రిజిస్ట్రేషన్ ఛార్జీలు విధించాలన్న దానిపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఇప్పటికే కార్యాచరణను ప్రారంభించింది. కలెక్టర్లు, ఆర్డీవోలతో జూన్ 18న జరిగే సమావేశం తర్వాత ఈ శాఖ క్షేత్రస్థాయిలో పని ప్రారంభిస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ ధరల సవరణకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఇప్పటికే మార్గదర్శకాలను విడుదల చేసింది. **(DESK)**

**NARASIMHAREDDY:** విద్యుత్ కొనుగోళ్లపై మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు లేఖ అందిందని, దానిపై ఎల్లుండి సమీక్షిస్తామని పవర్ కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహా రెడ్డి తెలిపారు. ఛత్తీస్ గఢ్ నుంచి విద్యుత్ కోనుగోలుతో పాటు భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్ లపై కేసీఆర్ చెప్పిన అంశాలను పరిశీలిస్తున్నామని, నిపుణుల కమిటీతో చర్చిస్తామని ఆయన చెప్పారు. అవసరమైతే కేసీఆర్ ను విచారణకు పిలుస్తామని చెప్పారు.**(DESK)**

**KRISHNA WATERS :** కృష్ణా జలాల విషయంలో తీర్పు వచ్చే వరకు 50:50 వాటర్ కోసం ప్రయత్నించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారులకు సూచించారు. ఈ రోజు హైదరాబాద్లో నీటిపారుదల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు ముందు ట్రిబ్యునల్ ముందు రాష్ట్రవాదనను బలంగా వినిపించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ముందున్న ట్రిబ్యునల్ అవాజ్ అంశాన్ని మహారాష్ట్ర, కర్ణాటకతో చర్చల ద్వారా పరిష్కరించుకోవడం మంచిదని సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ చేసిన ప్రతిపాదనను మంత్రి ఆమోదించారు. **(DESK)**

**BONALU:** రానున్న బోనాల పండగ కోసం విస్తృత ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. జంట నగరాల్లో జరగనున్న ఆషాడ బోనాల జాతర ఏర్పాట్లపై, జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బోనాల జాతర సందర్భంగా దేవాలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యం, హెల్త్ క్యాంపులు, అంబులెన్స్ లు, మొబైల్ టాయిలెట్స్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఖైరతబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత పాల్గొన్నారు. **(PTC)**

**PM-MANN KI BAAT :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తన భావాలను దేశ ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం 111వ ఎపిసోడ్ ఈ నెల 30వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది. ప్రధానమంత్రిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇదే తొలి మన్ కీ బాత్ కార్యక్రమం. ప్రజలు తమ సలహాలు, సూచనలను ఈ నెల 28 లోగా టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-7800కు ఫోన్ చేసి గాని, నరేంద్ర మోదీ యాప్- మై గౌవ్ ఫోరమ్, ఇతర వేదికల ద్వారా తెలియజేయవచ్చు.**( NSD)**

**JAGADEESH REDDY :** విద్యుత్ కొనుగోళ్లలో తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి నష్టం జరగలేదని మాజీమంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. ఆయన ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ..ఇందుకు సంబంధించి ఎలాంటి దర్యాప్తుకైనా సిద్ధమేనని అన్నారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై పలు ప్రశ్నలకు శాసనసభలోనే సమాధానాలు చెప్పామని, ఇందుకు సంబంధించి శ్వేతాప్రత్రాలు కూడా విడుదల చేశామని అన్నారు. కానీ ప్రస్తుతం ఈ అంశంపై ప్రభుత్వం నియమించిన కమిషన్ లేవనెత్తిన అంశాలకు, కేసీఆర్ సమాధానం చెప్పారని జగదీష్ రెడ్డి అన్నారు. జస్టిస్ నరసింహ్ రెడ్డి తెలంగాణ వాస్థవ్యుడు అయినప్పటికీ, కమిషన్ చైర్మన్ గా నియమితులైన తర్వాత మారిపోయారని, సమాధానం చెప్పాడానికి ఈ నెల 30 వ తేదీ వరకు గడువు ఇవ్వాలని కేసీఆర్ కోరినప్పటికీ, ఆ అవకాశం ఇవ్వలేదని అన్నారు. నిజాయితీ వ్యవహరించని పక్షంలో జస్టిస్ నరసింహ్ రెడ్డి, తమ బాధ్యత నుంచి తప్పుకోవాలని జగదీష్ రెడ్డి సూచించారు. **(DESK)**

**WEATHER:** తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కొద్దిసేపట్లో భారీ వర్షాలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడవచ్చని తెలిపింది. **(DESK)**

**NIRANJAN :** కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యాలపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ దర్యాప్తు నుంచి తప్పించుకోడానికే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, జస్టిస్ నరసింహా రెడ్డికి లేఖ రాయడాన్ని టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జీ. నిరంజన్ తప్పుబట్టారు. కేసీఆర్ ఇంకా తానే తెలివైనవాడినని, అన్ని విషయాలు తనకే తెలుసుననే భ్రమిస్తున్నారని నిరంజన్ అన్నారు. **(MSL)**

**GOVERNOR :** తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణ రేపు జరిగే ఈద్ ఉల్ ఆదా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ త్యాగాలకు అనన్య భక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇస్లాం మతంలో బక్రీద్ కు ప్రత్యేక స్థానముందని సేవ, సహాయం, సహృద్భావాలు ఈ పండగ ద్వారా ప్రతిభింబిస్తాయని అన్నారు. **(MSL)**

**MINISTERS :** పెద్దపల్లి జిల్లా సుల్తాన్ బాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడి, హత్య ఘటన దురదృష్టకరమని రాష్ట్రమంత్రులు డీ. శ్రీధర్ బాబు, సీతక్కలు అన్నారు. వారు ఈరోజు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన గంటలోపే పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరపాలని ఆదేశించారు. **(PTC)**

**BONALU**: Ponnam Prabhakar, who is in charge of minister Hyderabad, has instructed the officials to make elaborate arrangements for the coming bonalu celebrations. He suggested that Officials of all departments have been asked to move forward in coordination. He held a review meeting along with endowment minister Konda Surekha and officials at the MCHRD in Jubilee Hills on the preparations for the Ashada Bonala Jatra in twin cities. Speaking on the occasion, the Minister suggested that health camps should be set up with drinking water facility, mobile toilets and special ambulances at temples so that devotees coming to Bonalu do not face any difficulties. Khairatabad MLA Danam Nagender, GHMC Mayor Gadwal Vijayalakshmi and Deputy Mayor Srilatha were present on the occasion. (PTC-HYD)---10

**LOANS**: Minister Seethakka said a target has been set for banks to provide loans worth Rs 1 lakh crore in the next five years to women self-help groups in the state for various programmes under the Mahila Shakti scheme. She released the annual loan plan for self-help groups-bank